పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని వివిధ పాఠశాలల్లో గురువారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించాచారు. భోగి మంటలు వేసి చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ : విపస్యా హైస్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు


నల్లగొండ : భారత్ భవిత స్కూల్‌లో ...


చిట్యాల: కేటీఎస్‌లో భోగి మంటలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


నార్కట్‌పల్లి: శ్రీ కృష్ణవేణి పాఠశాలలో హరిదాసు వేషధారణలో విద్యార్థి


మర్రిగూడ: ముగ్గులు వేస్తున్న సూపర్‌వైజర్ యశోద, అంగన్‌వాడీ టీచర్లు


నల్లగొండలోని ఓక్ ట్రీ పాఠశాలలో భోగి మంటలు వేసి నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


చండూరు: గాంధీజీ పాఠశాలలో హరిదాసు వేషధారణలో చిన్నారి


నల్లగొండ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


కట్టంగూర్ : సాందీపని పాఠశాలలో భోగి మంటలు వేసి నృత్యం చేస్తున్న విద్యార్థులు


నకిరేకల్: శాస్త్ర స్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

క్లుప్తంగా

ఒడ్డె ఓబన్నకు నివాళి

నల్లగొండ : స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాజీమ్ అలీ అప్సర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, చక్రధరి రామరాజు, కౌన్సిలర్లు పున్న గణేశ్, సందీప్ ఇబ్రహీం, ఇంతియాజ్, నాయకులు కంది సూర్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్, వెంకన్న యాదవ్, వెంకట్‌నర్సయ్య, ఎల్లం రాజు, కాషాయ్య గౌడ్, జనార్దన్‌గౌడ్, గడ్డం దశరథ, సోమ మల్లయ్య, శంకర్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ బహూకరణ

మర్రిగూడ: టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్యకు సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు పి.పరమేశ్వరి అందదేశారు. కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, వాసుదేవరావు, డి.సుందరయ్య, ఉపేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో దొనకొండ వెంకటేశ్వర్లు, లెనిన్, బాసాని వెంకటయ్య, ఎండీ .జానీ శ్రీను, మదార్, యాదయ్య, యూసూఫ్ పాల్గొన్నారు.

ఊరెళ్తే సమాచారం ఇవ్వండి


మాట్లాడుతున్న సీఐ టి.మహేష్

చిట్యాల: నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లోని ప్రజలు సంక్రాంతి పండుగకు ఊరెళితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని నార్కట్‌పల్లి సీఐ టి.మహేష్ కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం ఆయన చిట్యాల ఎస్ఐ ఇరుగు రవితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. విలువైన బంగారం, వెండితోపాటు నగదును ఇళ్లల్లో ఉంచి వెళ్లవద్దని సూచించారు. పాడైపోయిన సీసీ కెమెరాలు ఉంటే వెంటనే బాగు చేయించుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కనగల్ : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలన్నారు.

ఎంపీఎల్ పరిశ్రమపై ఫిర్యాదు

చిట్యాల: ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ చిట్యాల మండలం వెలిమినేడు పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డీసీసీ నాయకుడు కొంపెల్లి వెంకట్‌రెడ్డి గురువారం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న పరిశ్రమ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరారు.

నేడు రక్తదాన శిబిరం

మర్రిగూడ: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల బస్టాండ్ వద్ద శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ గౌరవాధ్యక్షుడు పానుగోటి దామోదర్‌రావు, ఉపాధ్యక్షుడు వెంకటంపేట ఆంజనేయులు తెలిపారు. ఆసక్తిగలవారు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

ఏవీఎం విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్: ఇటీవల నెక్స్ట్‌జెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటీ పరీక్షలో నకిరేకల్‌లోని ఏవీఎం ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన సుదీక్ష, రామచరణ్, సాత్విక, సాయి ఐశ్వర్య, గ్రీష్మితా, ఆగ్నేష్, మహంతి, సాయి కుమార్, మణికాంత్, హర్షిణి, అక్షయ, మౌనికలు పోటీ పరీక్షలో పాల్గొని ప్రతిభ కనబర్చారని పేర్కొన్నారు. విద్యార్థులను ఆ పాఠశాల అధినేత ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి అభినందించి గోల్ మెడల్ అందజేశారు.

ఘనంగా కూడారై ఉత్సవం

శాలిగౌరారం: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం కూడారై ఉత్సవం ఘనంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం గోదాదేవి అమ్మవారికి పాయస నివేదన చేశారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య పూజారులు శేషభట్టర్ నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యుల నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో చామల వాణి, వెంకటరమణారెడ్డి, గోదల ప్రశాంతి, వెంకట్‌రెడ్డి, దునుక వెంకన్న, వాడపల్లి జగన్, రంగు భిక్షం, పడాల రమేశ్

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


చిట్యాల : చెక్కు అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 73 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఆయన చిట్యాలలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి విజన్‌తో నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మయాదగిరి, సర్పంచ్‌లు అంతటి వెంకటేష్‌గౌడ్, జనగాం రవీందర్‌గౌడ్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు వడ్డెపల్లి లక్ష్మయ్య, పెద్దబోయిన సత్తయ్య యాదవ్, కౌన్సిలర్లు జడల పూలమ్మ చినమల్లయ్య, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, ఎంపీడీఓ యాదగిరి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల ముత్తయ్య, ఉండ్ర భాగ్యమ్మ, సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి, సామ నరేందర్‌రెడ్డి, గోసుల భద్రాచలం, బింగి కొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, గిరి, శ్రీనివాస్, కార్యదర్శి శుభానోద్దీన్ పాల్గొన్నారు.

పశు వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

చండూరు (గట్టుపల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో పశు వైద్యాధికారిగా పనిచేస్తున్న బాలకృష్ణ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తేరట్‌పల్లి ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగె సత్తయ్య ఆరోపించారు. గురువారం గట్టుప్పల పశువైద్యశాలను ఆయన సందర్శించారు. వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. పశు వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సరైన సమయంలో వైద్యం అందక మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని అన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో సైతం వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవ తీర్మాలు చేసినట్లు వివరించారు. ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



సర్వసభ్య సమావేశంలో వేదికపై ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

మునుగోడు: మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని గుర్తించి కాపాడాలని రెవెన్యూ అధికారులకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారబోయిన స్వరూపరాణిరవి, ఎంపీపీ కర్నాటి స్వామి సూచించారు. గురువారం మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ స్వామి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖ అధికారులు తమ నివేదికలు చదివి వినిపిస్తుండగా ప్రజాప్రతినిధులు కలుగజేసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా మునుగోడు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 10, 45, 78 లలో ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మండలంలోని పెద్ద వాగును కొందరు ఆక్రమించుకుని పంటలు సాగుచేస్తున్నారని, వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే మండల ప్రజాప్రతినిధులంతా కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కోతులారం, కల్వలపల్లి, ఊకొండి గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని, ఆ విషయాన్ని సంబంధిత అధికారికి తెలియజేసేందుకు ఎన్నిమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని సర్పంచ్‌లు వంటిపాక జగన్, నడిపల్లి యాదగిరి, జాజుల పారిజాతలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. రావిగూడెం పాఠశాలలో ఉపాధ్యాయులు.. విద్యార్థులకు పాఠాలు బోధించకుండా నిత్యం సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ గుర్రం సత్యం ఆరోపించారు. మునుగోడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మురికి కాల్వల్లో నాణ్యత లోపించిందని, కాల్వల్లో మురుగు నిల్వ ఉంటోందని ఆ గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న పేర్కొన్నారు. స్వీపర్లు లేకపోవడంతో పాఠశాలల్లో శుభ్రత కరువై విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతి పాఠశాలలో స్వీపర్లను నియమించాలని వెల్మకన్నె సర్పంచ్ చెలమల్ల వెంకట్‌రెడ్డి కోరారు. ప్రభుత్వ హాస్టల్ వార్డెన్లు ప్రతి సర్వసభ్య సమావేశానికి హాజరుకాకుండా తప్పించుకుంటున్నారని, వారిపై సంబంధిత ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకునేలా లేఖ రాస్తానని ఎంపీపీ స్వామి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఆర్.భాస్కర్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నరేష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి: ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అధికారులు పర్యవేక్షించాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభలో వివిధ శాఖల అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్‌కు సంబంధించిన సమస్యలపై ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు, నార్కట్‌పల్లి పట్టణంలో సర్వే నంబర్ 591, 479, 481 లో, మాధవ ఎడవల్లిలో, అక్కెనపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సభలో తెలియజేశారు. మాధవ ఎడవల్లి, చిన్నతుమ్మలగూడెం గ్రామాల్లో కృష్ణా జలాలు రావడం లేదని తెలియజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడానికి స్థలం ఉపయోగించాలని సూచించారు. సర్వే నంబర్ 591లో ఉన్న ప్రభుత్వ భూమిలో త్వరలో పీఏపీఎస్ కార్యాలయం నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. సర్పంచ్‌ల పదవీ కాలం జనవరి చివరి వరకు పూర్తవుతుండడంతో సర్పంచ్‌లను సన్మానించారు. సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే వీరేశం మొదటిసారి రావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను సన్మానించారు. వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, మండల ప్రత్యేక అదికారి వెంకయ్య, ఎంపీపీడీఓ యాదగిరిగౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తిచేయాలి


రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న శ్యాంసుందర్‌రావు

మర్రిగూడ: శివన్నగూడ రిజర్వాయర్‌లో నష్టపోయిన భూ నిర్వాసితులకు మల్లన్నసాగర్ తరహాలో పరిహారం చెల్లించి, రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యామ్‌సుందర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రిజర్వాయర్ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాడు భూ నిర్వాసితులకు, ముంపు గ్రామస్తులకు ఇచ్చిన ప్రతి హామీతోపాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించడంతోపాటు తక్షణమే పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ, కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మీడియా కన్వీనర్ పిట్టల శ్రీనివాస్, చిట్యాల యాదగిరిరెడ్డి, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, పరమేష్, రాజేందర్‌నాయక్, పిట్టల అశోక్, రామకృష్ణ, శివాజీ, భిక్షమాచారి, రాజశేఖర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్

నల్లగొండ టూటౌన్: పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ సిబ్బందికి ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ సూచించారు. గురువారం నల్లగొండ మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్స్, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించి పట్టణ పరిశుభ్రతకు దోహదపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, డీఈ అశోక్‌కుమార్, కౌన్సిలర్ ఖయ్యుంబేగ్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బగోని కి పలువురి శుభాకాంక్షలు

నీలగిరి మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్బగోని రమేష్‌గౌడ్‌కు పలు సంఘాల నాయకులు, కౌన్సిలర్లు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖయ్యుంబేగ్, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ప్రదీప్‌నాయక్, సమి, బోయినపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తానా ప్రశంసాపత్రాలు అందజేత

శాలిగౌరారం: మండలంలోని పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 'తానా'(తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ప్రశంసా పత్రాలను సాధించారు. డాక్టర్ చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన 'అమ్మ నాన్న గురువు' శతకాలపై డిసెంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా 100 దేశాల్లో పదిలక్షల మంది విద్యార్థులు ఒకే సమయంలో పద్యార్చన చేశారు. అందులో భాగంగా పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ పాడిచేటి శంకర్ ఆధ్వర్యంలో 90 మంది విద్యార్థులు పద్యార్చన చేశారు. ఈ ప్రశంసా పత్రాలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం .సైదులు, పాఠశాల సమన్వయకర్త పాడిచేటి శంకర్ చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రాములు, ఏ.యాదగిరి, ఎం.రాములు, ఆర్.బాబు, వై.లింగారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

నార్కట్‌పల్లి: గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని డీఐఈఓ దస్రునాయక్ అన్నారు, నార్కట్‌పల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కళాశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ, అధ్యాపకులు అంకిత భావంతో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రి న్సిపాళ్ల భానునాయక్, నరేంద్రకుమార్, గోపాల్‌రె డ్డి, కళాశాల అభివృద్ధి కమిఒటీ సభ్యులు గంట హిమవంతరెడ్డి, శ్రావణ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నల్లగొండ టౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి, నీలగిరి ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు అన్నారు. గురువారం స్థానిక డాక్టర్స్‌కాలనీలో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ ప్రవీణ్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ మూర్తి, డాక్టర్లు విశ్వజ్యోతి, విజయ్ సుబ్బారావు, ప్రశాంత్‌రెడ్డి, శ్రవణ్, లెనిన్, లింగయ్య, జిల్లా దశరథ, సూరెడ్డి సరస్వతి పాల్గొన్నారు.

సాహితీ సౌరభాన్ని వెదజల్లిన 'రాచకొండ'

రామగిరి(నల్లగొండ): రాచకొండ సామ్రాజ్యం సాహితీ సౌరభం వెదల్లిన ప్రాంతమని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ సంగనభట్ల నరసయ్య అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన రాచకొండ సామ్రాజ్యం సాహిత్య సేవ ఉపన్యాస కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నేడు శిథిలాల్లో ఒదిగిన రాచకొండ సామ్రాజ్యం ఒకప్పుడు వైభవోపేతంగా విలసిల్లిందన్నారు. కార్యక్రమంలో పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ బెల్లి యాదయ్య, శీలం భద్రయ్య, భూతం ముత్యాలు, మంచిరాజు లక్ష్మీనరసింహారావు, సిలివేరు లింగమూర్తి, కోమటి మదుసూదన్, బక్క పిచ్చయ్య, ఎన్.భీమార్జున్‌రెడ్డి, బండారు శంకర్, సుధీర్, నందిభట్ల శంకరయ్య, రఘువీర్ ప్రతాప్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి

నల్లగొండ టౌన్: డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్‌మాదిగ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 29న నిర్వహించనున్న పోరు గర్జన సభ కరపత్రాలను గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విడుదల చేసిన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నకిరేకంటి అంజయ్యమాదిగ, కందికంటి యాదగిరి, చింత సైదులు, బొజ్జ యేసు, చింత లక్ష్మణ్, శాంతకుమార్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కనగల్: మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో పానుగోడు ప్రీమియర్ లీగ్ నల్లగొండ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను మాజీ జెడ్పీటీసీ మందడి రాంచంద్రరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెరుగు శివయ్య, మాజీ ఎంపీటీసీ రాజీవ్, మాజీ సర్పంచ్‌లు క్షేత్రయ్య, యాదయ్య, వెంకటేశం, శివకుమార్, నర్సింహ, చంద్రశేఖర్, టోర్నమెంట్ నిర్వాహకులు వెంకన్న, దశరథ, రాకేష్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేత

నకిరేకల్: మున్సిపల్ కేంద్రానికి చెందిన గార్లపాటి అరవింద్‌రెడ్డి–శోభారెడ్డి కుమారుడు సాయినాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సెంటినియల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వీవీఎం పాఠశాలలో 40మంది విద్యార్థులకు షూ, నోట్‌బుక్స్ , పెన్సిళ్లు, ఇతర మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వంటిపాక సోమేష్, ప్రతినిధులు మారిడి చంద్రశేఖర్, యన్న శ్రీనివాస్, కందాల వెంకట్‌రెడ్డి, సూదిరెడ్డి, బాబురెడ్డి, రేకిరెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటయ్య, పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టౌన్: నిసార్ ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఇన్‌చార్జ్ మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్, జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని నిసార్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రోగులకు ఈసీజీ, ర్యాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, గుండె జబ్బులకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. కార్డియాలజిస్టు డాక్టర్ జాహిత్, కె.ప్రవీణ్‌కుమార్, మహ్మద్ అశ్వాక్, డాక్టర్ ఏఏఖాన్, ఎంఏ అజీజ్, ఎండీ .అబ్దుల్‌అలీం , సుఫియానుద్దిన్, పర్వేజ్, మహ్మదమ్‌అతీక్, లతీఫ్‌ఖాన్, షరీఫ్, అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వివిధ సంఘాల నాయకులు


కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న చింతరెడ్డి నాగిరెడ్డి

నల్లగొండ టౌన్: నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దాసరి హరిచందనను గురువారం టీఎన్‌జీఓ ప్రతినిధులు కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణ్‌కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి మేడి జయరావు, చేపూరి నర్సింహాచారి, వెల్లంకి మాధవి, నాగిళ్ల మురళి, కె.దయాకర్‌రావు, రమాదేవి, డి.లక్ష్మి, వి.భాస్కర్, డీఐరాజు, వెంకట్‌రెడ్డి, సైదులునాయక్, షఫీ, జే.శేఖర్‌రెడ్డి, దుర్గయ్య, మనోజ్, ఆకునూరి లక్ష్మయ్య, వెంకటయ్య, రేణు, వహిద్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిచందనను జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్‌క్రాస్ అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి, సభ్యులు డాక్టర్ పుల్లారావు, సూరెడ్డి సరస్వతి, నర్సిరెడ్డి, జిల్లా దశరథ పాల్గొన్నారు. అదేవిధంగా కలెక్టర్‌ను ధర్మాపురం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ చింతరెడ్డి నాగిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాహుల్ యాత్రకు ఎమ్మెల్యే వీరేశం సంఘీభావం


కారుకు యాత్ర స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ నెల 14న మరో మహా యాత్రకు శ్రీకారం చుట్టారు. మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టనున్న భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా ప్రచార స్టిక్కర్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం తన వాహనానికి స్వయంగా అతికించారు.